www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 8 అక్టోబర్ 2025

5

అన్నమయ్య



విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు

ప్రజాశక్తి- రాయచోటి: ఏపి రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఖతార్ దేశంలోని దోహా లోకేషన్‌లో హోమ్ కేర్ నర్స్ ఉద్యోగం కోసం అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు రిజిస్ట్రేషన్ లింకులో రిజిస్ట్రేషన్ చేసు కోవాలని జిల్లా నైపుణ్య అధికారి దాసరి నాగార్జున మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థుల 21-40 లోపు వయస్సు, బిఎస్సి లేదా జిఎన్ఎం నర్సింగ్ విద్యార్హత, రెండేళ్ల అనుభవం కల్గి ఉండాలని తెలిపారు. ఉద్యోగానికి ఎంపికైన వారికి నెలకు రూ.1.20 లక్షల వేతనం పొందవచ్చున్నారు. టాక్స్ ఫ్రీశాలరీ, ఉచిత వసతి, వైద్యం, రవాణా సదుపాయం కల్పిస్తారన్నారు. ఈనెల 13న రిజిస్ట్రేషన్‌కు చివరి గడువన్నారు. రష్యా దేశంలోని స్మార్టెక్ ద్వారా డిప్లమా ఇన్ మెటలర్జీ కోర్సుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఏపి రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రష్యా దేశంలోని కోర్సు కోసం అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 18-21 వయసుగల యువతి యువకులు ఫ్లూయెంట్‌గా ఇంగ్లీష్ మాట్లాడాలని తెలిపారు. జర్మన్ దేశంలో పిజియోథెరపీ, ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్ ఉద్యోగ అవకాశాలున్నాయన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు పాస్‌పోర్టు, అనుభవం సంబంధిత విద్యా ధ్రువపత్రాలతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు. https://naipunyam.ap.gov.in/user-registrationలో నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 919052717078,9988853335లో సంప్రదించాలన్నారు.

సుప్రీం కోర్టు సిజెఐపై దాడి దుర్మార్గం

ప్రజాశక్తి-రాయచోటి

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయిపై సోమవారం దాడికి ప్రయత్నించిన న్యాయవాది రాకేష్ కిషోర్‌ను కఠినంగా శిక్షించాలని రాయచోటి న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి కోర్టు మెయిన్ గేటు వద్ద మంగళవారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రాయచోటి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ధనుంజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి పి.రెడ్డిబాషా మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఉన్న వ్యవస్థలన్నీ రాజ్యాంగబద్ధంగా నడవని సందర్భాలలో న్యాయవ్యవస్థ జోక్యం చేసుకునే విధంగా రాజ్యాంగం న్యాయవ్యవస్థకు ప్రత్యేక అధికారాలు కట్టబెట్టిందని పేర్కొన్నారు. అలాంటి అత్యున్నత న్యాయవ్యవస్థ ః కు ప్రథమ ప్రతినిధిగా ఉన్న న్యాయమూర్తిపై దాడికి ప్రయత్నించడం క్షమించరాని నేరం అని వారన్నారు. వందలాదిమంది న్యాయ కోవిదుల సమక్షంలో సిజెఐపై దాడికి ప్రయత్నించిన న్యాయవాది రాకేష్ కిషోర్ దేశంలో ఎక్కడా న్యాయవాద వృత్తి చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ఎస్. ప్రభాకర్ రెడ్డి, ట్రెజరర్ ఆదిరెడ్డి నాయక్, లైబ్రరీ సెక్రటరీ టీవీ.రమణ,బార్ సోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఆనంద్ కుమార్,చిన్నయ్య,టి. ఈశ్వర్,పి.రెడ్డయ్య, ఎం. నాగేశ్వరరావు,మోహన్ రెడ్డి, హుమయున్‌బాషా, డి. నాగముని, కె.వరలక్ష్మి, కృష్ణమా, నిరంజన్, కె.ఇ.రమణ, ఇలియాస్‌బాషా, సయ్యద్ బాషా, ఆర్‌డి ఆనంద్, ఉత్తేజ్ కుమార్, శివకుమార్, ఎం. జగదీష్, భరత్ కుమార్ రెడ్డి, ఇర్షాద్, పవనిష్ రెడ్డి, సి.ప్రవీణ్ పాల్గొన్నారు

దాడిని ఖండించండి: కెవిపిఎస్

రాయచోటి అర్బన్ : సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై కోర్టు ఆవరణంలోనే చోటు చేసుకున్న దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలని అన్నమయ్య జిల్లా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు డి.సి. వెంకటయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సనాతన ధర్మానికి వ్యతిరేకంగా మాట్లాడాడనే నెపంతో న్యాయవాది కిషోర్ ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేయడం పై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. ప్రజలందరూ ఐక్యంగా మతోన్మాదుల దుశ్చర్యలను ఖండించాలని తెలిపారు.

సిజెఐపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

మదనపల్లె అర్బన్: భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయిపైకి చెప్పు విసిరి, అవమానించిన సంస్కారహీనమైన న్యాయవాది చర్యను, విడుదలై చిరుతైగల్ కట్చి తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మత ఉన్మాదం తలకెక్కిన ఆ న్యాయవాది న్యాయవాద వృత్తి అనుమతిని తక్షణమే రద్దు చేసి, యుఎపిఎ చట్టం కింద అతన్ని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విసికె, బాస్ సంస్థల నాయకులు నీరుగట్టి రమణ, సొన్నికంటి రెడ్డెప్ప, డేగాని రమణ, తెట్టు శ్రీనివాసులు, గూడుపల్లి గంగులప్ప, రవిశంకర్, తలారి కృష్ణ, బురుజు రెడ్డిప్రసాద్, శంకర్, బురుజు చంద్ర పాల్గొన్నారు. **కలికిరి:** జడ్జిపై దాడి చేసిన వ్యక్తిపై దేశద్రోహి కేసు పెట్టాలని ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీ జెఎసి ఆధ్వర్యంలో కలికిరి లోని అంబేద్కర్ విగ్రహం ముందర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతటి ఉన్నత స్థాయిలో ఉన్న కుల వివక్షత వెంటాడుతుందనడానికి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై చేసిన దాడే నిదర్శనమన్నారు. ఈ దాడి రాజ్యాంగం మీద, భారత పార్లమెంట్ మీద, భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు మీద, ప్రజాస్వామ్యం మీద దాడిగా పరిగణించి, ఆ లాయర్ పై దేశద్రోహం కేసు పెట్టి బహిరంగంగా ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనారిటీ జెఎసి నాయకులు, మహిళా నాయకురాలు గోపమ్మ, బిసి నాయకులు, యువజన విభాగం కార్యవర్గ సభ్యులు యుగంధర్, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు సామ్యూల్, సోషల్ మీడియా నాయకులు భాను ప్రకాష్ పాల్గొన్నారు.



రాయచోటి : కోర్టు వద్ద నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

నకిలీ మద్యం వ్యవహారం..ఎక్సైజ్ సిఐపై వేటు

ప్రజాశక్తి-మదనపల్లె/మదనపల్లె అర్బన్

ములకలచెరువు ఎక్సైజ్ సిఐ హిమబిందుపై వేటు పడింది. ములకలచెరువులో నకిలీ మద్యం తయారీ ముఠా పోలీసులకు పట్టుబడిన విషయం తెలిసిందే. కల్తీ మద్యం తయారవుతున్నా పసిగట్టలేదని ములకలచెరువు ఎక్సైజ్ సిఐ హిమబిందుపై బదిలీవేటు పడింది. విజయవాడ ఎక్సైజ్ కమిషనర్ ఆఫీస్‌కు అటాచ్ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. లక్కిరెడ్డిపల్లె ఎక్సైజ్ సిఐ కిశోర్‌కుమార్‌కు ములకలచెరువు బాధ్యతలు అప్పగించారు. ములకలచెరువు-మదనపల్లె పాత రోడ్డులోని కనుగొండ ఆర్చి సమీపంలో ఉన్న ఓ పాత డాబాను అవాసంగా మార్చుకుని విజయవాడకు చెందిన జనార్ధన్‌రావు, ఆయన అనుచరుడు రాజు నకిలీ మద్యం తయారు చేశారు. ఈ విషయం ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో దాడులు నిర్వహించాలని కడప ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ వేంపల్లి చంద్రశేఖర్‌రెడ్డిని ఆదేశించారు. ఆయన రాయచోటి ఇఎస్ మధుసూదన్, సిబ్బందితో దాడులు చేసి రూ.1.75 కోట్ల విలువైన నకిలీ మద్యంతో పాటు తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. మరో 15 వేల ఖాళీ సీసాలు, 1,050 లీటర్ల స్పిరిట్, సరఫరాకు ఉంచిన 1,500 లీటర్ల నకిలీ మద్యం బాటిళ్లు, ఇతర సామగ్రి, మద్యాన్ని సరఫరా చేసే వాహనాన్ని సీజ్ చేసి పలువురిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో నకిలీ మద్యం తయారీ, అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న సమయంలో అధికారులు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది.



ఎక్సైజ్ సిఐ హిమబిందు



ఇటీవల పట్టుబడిన మద్యం (ఫైల్ ఫొటో)

పనిగంటల బిల్లును ఉపసంహరించుకోవాలి

- కలెక్టరేట్ ఎదుట ధర్నాలో నాయకుల డిమాండ్



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి - రాయచోటి అర్బన్

కూటమి ప్రభుత్వం కార్మికుల పని గంటలు పెంచుతూ చేసిన బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం అనుబంధ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, కౌలు రైతు సంఘాల రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు కలెక్టరేట్ ఎదుట కార్మికులు ధర్నా చేపట్టారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు మాట్లాడుతూ పరిశ్రమలను మూడు షిఫ్ట్‌లను, రెండు షిఫ్ట్‌లుగా ప్రతి ముగ్గురిలో ఒకరి ఉపాధి పోతుందన్నారు. పట్టపగలే మహిళలకు రక్షణ కల్పించలేని కూటమి ప్రభుత్వం రాత్రి వేళల్లో మహిళలతో పనులు చేయించడం మానుకోవాలని పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ, అంతర్జాతీయ కార్మిక సంస్థ సర్వేలో అధిక పని గంటల వల్ల 30 శాతం కార్మికులలో హృద్రోగ మరణాలు పెరుగుతున్నాయని, కార్మికుల మానసిక సమస్యలు పెరుగుతున్నాయని, సరుకుల క్వాలిటీ పడిపోయి అంతర్జాతీయ పోటీలో నిలబడలేక పోతున్నాయని తెలిపిందన్నారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల కార్మికుల కుటుంబాలు చిన్నాభిన్నమవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పందికాల్ల మణి మాట్లాడుతూ 8 గంటల పని విధానం ఉన్నప్పుడే అనేక పరిశ్రమలలో యాజమాన్యం కార్మికులతో 13 గంటలు పని చేయించారని చెప్పారు. అధికారికంగా 13 గంటలకు నిర్ణయిస్తే యాజమాన్యాలు 14 గంటలు పని చేయించుకొని బానిసలుగా మారుస్తారంటూ ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం పని గంటల పెంపు నిర్ణయాన్ని రద్దు చేయకపోతే పోరాటాలకు కార్మికులు, ఉద్యోగులు సిద్ధపడాలని ఆయన పిలుపునిచ్చారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ నిర్ణయించే సుంకాలను తిప్పి కొట్టడంతో ధరలు అదుపులో ఉంటాయన్నారు. త్వరలో 12 పిఆర్‌సి ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరారు. లేబర్ కోడ్లు రద్దు కోసం దీర్ఘకాలిక ఐక్య పోరాటాలు చేయడానికి నాలుగు సంఘాల ఆధ్వర్యంలో నిరవధిక పోరాటాలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి భాగ్యలక్ష్మి, ఉపాధ్యక్షులు వెంకట్రామయ్య, సురేంద్రబాబు మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు బి.వి. రమణ, పి.వి. రమణ చెన్నయ్య, రాంబాబు హరి, సిద్ధమ్మతోపాటు మున్సిపల్ గ్రామ పంచాయతీ కార్మికులు, అంగన్వాడీ స్కీం వర్కర్లు పాల్గొన్నారు.

నిలకడగా టమోటా ధరలు



మదనపల్లె మార్కెట్‌కు వచ్చిన టమోటాలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె టమోటా మార్కెట్‌లో గత వారం రోజులుగా నిలకడగానే టమోటా ధరలు కొనసాగుతున్నాయి. మంగళవారం మదనపల్లె టమోటా మార్కెట్‌కు 15 మెట్రిక్ టన్నులు రాగా మొదటి రకం టమోటాలు 1 కిలోలు ధర రూ.190 నుంచి రూ.230 వరకు పలికింది. సరాసరి ధర రూ.220కు వ్యాపారులు కొనుగోలు చేశారు. రెండో రకం టమోటాలు 10 కిలోలు రూ.130 నుంచి రూ.180ల ధర పలికింది. సరాసరి రూ.160లకు అమ్ముడు పోయింది. మొదటి రకం టమోటాలు కిలో రూ.20లు, రెండో రకం టమోటాలు కిలో రూ.16లు చొప్పున రైతులకు దక్కింది. ఆసియాలోనే అతిపెద్దదైన మదనపల్లె మార్కెట్ యార్డుకు మదనపల్లె మండలంతో పాటు రామసముద్రం, నిమ్మనపల్లి, పుంగనూరు, వాయల్పాడు, కురబలకోట, తంబళ్లపల్లె, పెద్దమండెం, ఇటు కర్ణాటక రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి రైతులు టమోటాలు తీసుకొస్తుంటారు. అయితే ఇటీవల కాలంలో టమాటా ధరలు అమాంతం పడిపోవడంతో రైతులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారు. దిగుబడి తగ్గినప్పటికీ ఎగుమతులు లేకపోవడంతో ధరలు పతనమైనట్లు అటు అధికారులు, ఇటు రైతులు తెలిపారు. మండి నిర్వాహకులు రైతుల పక్షాన కాకుండా వ్యాపారుల పక్షాన నిలబడి జాక్ పాట్‌ల పేరుతో రైతులను మరింత ఇబ్బందుల్లోకి నెట్టారు. రైతులు ధరల్లేక పెట్టుబడి కూడా రాక కుదేలయ్యారు. గత వారం, పది రోజులుగా ధరలు నిలకడగా ఉండడంతో రైతులు ఊపిరి పీల్చుకుంటున్నారు.ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి గిట్టుబాటు ధర కల్పించాలని, టమోటా ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. టమోటా పల్ప్ యూనిట్లను స్థాపిస్తే టమోటా రైతులకు ఖచ్చితంగా మంచి రోజులు వస్తాయని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి : ఎస్‌పి

ప్రజాశక్తి-కలకడ

నేరాల నియంత్రణపై పోలీసు సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్‌పి ధీరజ్ కునుబిల్లి ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రమైన కలకడ పోలీసు స్టేషన్‌ను ఎస్‌పి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా ఆయన పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. సిబ్బందితో మాట్లాడుతూ పోలీసు స్టేషన్ పరిసరాలను, లోపలి గదులను పరిశీలించిన ఎస్‌పి సిబ్బంది పనిచేసే ప్రాంతం ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉండాలని ప్రత్యేకంగా ఆదేశించారు. స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డు నిర్వహణను ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉంచాలని, కేసుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం వహించవద్దని స్పష్టం చేశారు. పోలీసు స్టేషన్‌ను ఆశ్రయించే ప్రజల పట్ల సానుభూతి ప్రదర్శించాలని, వారి సమస్యలను చట్ట పరిధిలో విచారణ జరిపి తక్షణమే పరిష్కారం అందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సర్కిల్ పరిధిలో నేరాల నియంత్రణ కోసం రాత్రిపూట గస్తీని పెంచాలని సీఐని ఆదేశించారు. సైబర్ నేరగాళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించేలా చూడాలన్నారు. మైనర్లు వాహనాలు నడపకుండా, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. అసాంఘిక కార్యక్రమాలను, చట్ట వ్యతిరేక కార్యక్రమాలను సహించరాదని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బంది సంక్షేమ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని సిఐ బి.లక్ష్మన్నకి సూచనలు సలహాలు అందించారు. స్మార్ట్ పోలీసింగ్‌తో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. మండలంలో ప్రతి గ్రామంలో పోలీసులు పర్యటించి స్నేహభావంతో ప్రజలతో మెలగాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా నియంత్రించాలని ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. యువత తప్పుదోవ పట్టకుండా ఉండేందుకు వారు విద్యను అభ్యసిస్తున్న పాఠశాలలో కళాశాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. మండలంలో ఎక్కడ గాని నాటు సారా తయారీ విక్రయాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో చోరీలు జరగకుండా నియంత్రించేందుకు ప్రతి గ్రామంలో పోలీసులు చలనం ఉండాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో జరిగే చిన్న చిన్న ఘర్షణలను అక్కడకక్కడే పరిష్కరించేలా పోలీస్ సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో కలకడ సిఐ బి.లక్ష్మన్న, ఎస్ఐ బి.రామాంజనేయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



పోలీసు స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న ఎస్‌పి ధీరజ్ కునుబిల్లి

వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయం : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయమని, వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక రాయచోటిలోని కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ నిశాంత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం మహర్షి వాల్మీకి జయంతిని ప్రతి జిల్లాలో నిర్వహించే విధంగా ఆదేశాలు జారీ చేసిందని పేర్కొన్నారు. మహర్షి వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామని తెలిపారు. హిందూ ఇతిహాస గ్రంథమైన రామాయణాన్ని 24 వేల శ్లోకాలతో మహర్షి వాల్మీకి రచించాడని తెలిపారు. ప్రతి ఒక శ్లోకంలో ఒక సందేశాన్ని తెలియజేసే విధంగా ఉంటుందని చెప్పారు.న ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు తెలియజేసే విధంగా చూడాలని పేర్కొన్నారు. ఒక మనిషి ఏ విధంగా జీవించాలో రామాయణం మనకు తెలుపుతుందని పేర్కొన్నారు. వాల్మీకి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. వాల్మీకి మహర్షి అడుగుజాడల్లో నడిచి మన జీవిత లక్ష్యాలను ఉన్నతంగా తీర్చి దిద్దుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ అధికారి సురేష్ కుమార్, సోషల్ వెల్ఫేర్ అధికారి దామోదర్‌రెడ్డి, స్టేట్ వాల్మీకి డైరెక్టర్ మండెం ప్రభాకర్, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు యోగానంద, మదనపల్లి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్యామలమ్మ, వార్డెన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మనోహర్‌రెడ్డి, వాల్మీకి కుల సంఘ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.



వాల్మీకి మహర్షి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ నిశాంత్ కుమార్

కల్తీ మద్యంపై నిఘా : సిఐ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మొలకలచెరువులో వెలుగు చూసిన కల్తీ మద్యం ప్రకంపనలపై మదనపల్లె ఎక్సైజ్ శాఖ పరిధిలో నిఘా పెట్టినట్లు ఎక్సైజ్ సిఐ భీమలింగ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొలకలచెరువు మండలంలో పెద్ద ఎత్తున కోట్లాది రూపాయల కల్తీ మద్యం వెలుగు చూసిన సంగతి తెలిసిందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాము మదనపల్లె ఎక్సైజ్ శాఖలో శాఖ పరిధిలో ఉన్న ఐదు మండలాలలో నిఘా పెట్టామని తెలిపారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అన్నిప్రాంతాల్లోనూ కల్తీ మద్యం మూలాలు ఉన్నాయేమోనని జల్లెడ పడుతున్నామన్నారు. ఇప్పటి వరకు మాకు అలాంటి జాడలు ఎక్కడా కనబడలేదన్నారు.ముఖ్యంగా బెల్టు షాపులపై దాడులు చేసి ఈ మధ్య కాలంలోనే 40 కేసులు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఏదైనా శుభకార్యలకు,జాతర్లకు గాని ఇతరత్రా కార్యక్రమాలకు లకు ఎవరైనా తక్కువ ధరకు మద్యం విక్రయిస్తామని చెబితే దాన్ని కచ్చితంగా అనుమానించాల్సిందేనన్నారు. వంద రూపాయలు ఖర్చు అయ్యే మద్యాన్ని రూ. 80 లకు ఇస్తున్నారంటే అది కల్తీ మధ్యమే ఉంటుందని, లేదంటే నాశిరకం మద్యం అయ్యుంటుందనిగమనించాలన్నారు. అలాంటి వాటిని తమ దృష్టికి తీసుకొస్తే వాటిని అరికట్టి నిందితులను అరెస్టు చేసి జైలుకు పంపుతామని తెలిపారు. ప్రజలు ఎక్సైజ్ పోలీసులకు సహకారం అందించాలని కోరారు.

అవగాహనతో మధుమేహం నియంత్రణ

ప్రజాశక్తి-మదనపల్లె: ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం, సమయానికి మందులు తీసుకోవడం ద్వారా మధుమేహ వ్యాధిని నియంత్రించవచ్చునని లయన్స్ పావులూరి సుబ్రహ్మణ్యం నాయుడు అన్నారు. మంగళవారం స్థానిక మల్లికార్జున సర్కిల్ వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ రక్త పరీక్షలు నిర్వహించారు. ప్రతి నెల మొదటి మంగళవారం ఈ ఉచిత సిగ్నేచర్ క్యాంప్ నిర్వహిస్తామన్నారు. మధుమేహం అనేది రక్తంలో చక్కెర స్థాయి అధికంగా ఉండే దీర్ఘకాలిక వ్యాధి అని, ఇది సాధారణంగా ఇన్సులిన్ హార్మోన్ లోపం లేదా దాని ప్రభావం తగ్గడం వల్ల వస్తుందన్నారు. తగిన జాగ్రత్తలు తీసుకుంటే మధుమేహం ఉన్నవారూ ఆరోగ్యంగా, సంతోషంగా జీవించవచ్చునన్నారు. కార్యక్రమంలో లయన్ సుబ్బారెడ్డి, లయన్ సంతోష్ కుమార్, లయన్ చిన్నరెడ్డి, లయన్స్ డాక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

కల్తీ మద్యం దందా చేసింది వైసిపినే : టిడిపి

ప్రజాశక్తి - రాయకోటి



మాట్లాడుతున్న ఖాదర్‌బాషా

రాష్ట్రంలో దొంగ ఫ్యాక్టరీలు పెట్టి నకిలీ మద్యం దందా చేసింది వైసిపినే టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా, టిడిపి రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకట సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు చంద్రబాబు నాయుడు, మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి చేస్తున్న మేలు చూసి ఓర్వలేకనే చిల్లర ప్రకటనలు చేయడం వైసిపి నాయకులు మానుకోవాలని హెచ్చరించారు. కల్తీ మద్యం యొక్క మొత్తం తతంగం తాడేపల్లి ప్యాలెస్ వద్దే ఉన్నాయని తెలిపారు. గత ఐదేళ్లలో కల్తీ మద్యం వల్లే 30 వేల మంది ప్రాణాలు కూడా కోల్పోయారని పేర్కొన్నారు. కల్తీ సారామృతులపై వైసిపి నాయకులు హేళన చేసి మాట్లాడటం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అని చెప్పారు. నేడు కల్తీ మద్యంపై మాట్లాడటం వైసిపి నాయకులకు సిగ్గు చేటని చెప్పారు. కల్తీ సారా నిందితులకు చంద్రబాబు నాయుడు కఠినంగానే శిక్షించేందుకు అధికారులకు ఆదేశాలు కూడా జారీ చేశారని తెలిపారు. గత ప్రభుత్వంలో కొత్త కొత్త నకిలీ బ్రాండ్లతో ప్రపంచంలోనే ఎవరు వినని పేర్లతో మద్యం ప్రియుల ప్రాణాలను బలితీసుకుందని వైసిపి ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. గత వైసిపి ప్రభుత్వంలో కల్తీ మద్యం వల్ల చనిపోతే నిందితులను కాపాడేందుకు ప్రయత్నించ లేదా అన్నారు. కల్తీ మద్యం బాధితుల పట్ల జోగి రమేష్ అహంకారంగా మాట్లాడారని చెప్పారు. వైసిపి ఐదేళ్ల పరిపాలనలో మీరేం చేశారో మర్చి పోయి ఆరోపణలు చేయడం సబబు కాదని హితవు పలికారు. చంద్రబాబు నాయుడు పరిపాలన క్రమశిక్షణ కలిగిన వ్యక్తని, ప్రభుత్వంపై బురద చెల్లడం మంచిది కాదన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు శివారెడ్డి, జయరామిరెడ్డి, రోషా పాల్గొన్నారు.

అభివృద్ధికి సోపానాలు పరిశోధనలే

ప్రజాశక్తి-మదనపల్లె

మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ యూనివర్శిటీలో రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో రీసెర్చ్ ఆర్టికల్ రిట్రాక్షన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు వైస్ ఛాన్సిలర్ డాక్టర్ యువరాజ్ తెలిపారు.కార్యక్రమంలో యూనివర్శిటీ ఆర్అండ్‌డి అడ్వైసర్ డాక్టర్ ఆర్.తులసి రామ్ నాయుడు మాట్లాడుతూ పరిశోధన పత్రాల ప్రచురణలో శాస్త్రీయ నైతికత, ప్రమాణాలు, పారదర్శకత ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పరిశోధన పత్రాలను సమర్పించే ముందు పాటించాల్సిన నిబంధనలు, కాపీరైట్ ఉల్లంఘనలు, ప్లాగరిజం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఉపసంహరణ గురించి వివరిస్తూ, ప్రచురిత వ్యాసం శాస్త్రీయ రికార్డుల నుంచి అధికారికంగా ఉపసంహరించుకోవడం అవసరమయ్యే పరిస్థితులను వివరించారు.

ప్రాంగణ ఎంపికల్లో పది మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-మదనపల్లె

పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో గల ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో వి స్టాండ్ ఫర్‌యు సొల్యూషన్స్ సంస్థచే క్యాంపస్ ప్లేస్‌మెంట్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలకు చెందిన పది మంది విద్యార్థులు సంవత్సరానికి రూ.3.5 లక్షల వేతనంతో ఎంపికైనట్లు సంస్థ హెచ్ఆర్ మేనేజర్ తేజస్ గౌడ తెలిపారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్. రామలింగారెడ్డి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ తమ ప్రతిభతో ఉన్నత శిఖరాలను అధిరోహించి, తల్లిదండ్రులు, కళాశాలకు పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రాయుడు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ ఆఫీసర్ మిస్టర్ సి.మనోజ్ కుమార్, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

14న వాహనాల వేలం పాట

ప్రజాశక్తి - రాయచోటి

ఈనెల 14న రాజంపేటలో రవాణాశాఖ ఆధ్వర్యంలో ఆర్‌టిసి డిపోలో వాహనాల వేలం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా రవాణాశాఖ అధికారి ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రవాణా శాఖ అధికారులు తమ తనిఖీల్లో పట్టుబడిన వాహనాలను రాజంపేట ఆర్‌టిసి డిపోలో ఈనెల 14న ఉదయం 10 గంటలకు వేలం కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

అనాథ చిన్నారులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్



తల్లిదండ్రుల మృతితో అనాథలైన చిన్నారులు

రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన చిన్నారులను ప్రభుత్వం ఆదుకొని సహాయ సహకారాలు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. రామసముద్రం మండలం కమ్మవారిపల్లి పంచాయతీ, ఎర్రబోయినపల్లెకు చెందిన రామాంజులు, కళావతి దంపతులకు గౌతమ్, వంశీ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. రామాంజులు, కళావతి దంపతులు బెంగళూరులో కూలి పనులు చేసుకుంటూ జీవనం చేసేవారు. దసరా సెలవులకు స్వగ్రామానికి వచ్చి సోమవారం తిరిగి బెంగళూరుకు ద్విచక్ర వాహనంలో బయలుదేరారు. మార్గమధ్యంలోని కర్ణాటక రాష్ట్రం రాయల్పాడు వద్ద వీరిని టెంపో ఢీకొనడంతో దుర్మరణం చెందారు. వీరి కుమారులు ఇద్దరూ అనాథలయ్యారు. ప్రభుత్వం ఈ చిన్నారులను ఆదుకొని సహాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నవోదయకు దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

జవహర్ నవోదయ పాఠశాలలో 9వ తరగతి, 11వ తరగతి ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ గీత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 9వ తరగతి, 11వ తరగతిలో చేరగోరు విద్యార్థులు అక్టోబర్ 21లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసు కోవాలన్నారు. దరఖాస్తు పూర్తిగా ఉచితం అని తెలిపారు. ఈ సదవకాశాన్ని బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు, ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులు, పేద విద్యార్థులు వినియోగించుకోవాలని ఆమె పేర్కొన్నారు.

ఆర్‌టిసిలో మెకానిక్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

పట్టణంలోని ఆర్‌టిసి డిపిలో అదనపు మెకానిక్‌గా కాంట్రాక్ట్ ప్రతిపాదికన పనిచేయడానికి అవకాశం కల్పిస్తున్నట్లు రాయచోటి డిపో మేనేజర్ మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఐటిఐలో డీజిల్, మోటార్ మెకానిక్‌గా ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులన్నారు. ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఐటిఐలో డీజిల్, మోటార్ మెకానిక్‌గా ఉత్తీర్ణత సాధించిన వారు సర్టిఫికెట్లతో డిపో మేనేజర్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.


సంత ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

జీవాల సంత ప్రారంభం

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డు ఆవరణంలో మంగళవారం ఉదయం జీవాల సంతను లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్‌వి షఫీనాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని చుట్టుపక్కల గ్రామాల రైతులకు గొర్రెలు, మేకలు పెంపక దారులకు వ్యాపారులకు లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ ఆవరణంలో సంత అనువుగా ఉంటుందన్నారు. స్థానిక రైతులు, వ్యాపారులు పెంపకం దారులకు ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి సంత ఏర్పాటుకు సహకరించారని మంత్రి సహకారంతో సంతలో వసతులన్నీ ఏర్పాటు చేయనున్నారు. అనంతరం టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి మార్కెట్ కమిటీ సంత ప్రాంతాన్ని సందర్శించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మదన్‌మోహన్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లికార్జున, శివారెడ్డి, ఖాదర్‌బాషా, మస్తాన్ పాల్గొన్నారు.

సంబేపల్లి ఎస్ఐగా రవికుమార్

ప్రజాశక్తి- కలకడ(సంబేపల్లి)



సంబేపల్లి మండల నూతన ఎస్ఐగా కె.రవికుమార్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ భక్తవత్సలం బదిలీపై వెళ్ల డంతో అప్పటి నుండి ఖాళీగా ఉన్న ఎస్ఐ పోస్టులో గతంలో రామసముద్రం ఎస్ఐగా విధులు నిర్వహించిన కె.రవికుమార్ బదిలీపై రాయచోటికి వచ్చి ఎస్‌పి ఆదేశాల మేరకు సంబేపల్లి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించినట్లు తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నేరాలను అదుపు చేసి, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని తెలిపారు. పేకాట, జూదం, కోడిపందాలు, నాటుసారా తయారీ, అమ్మకాలు, చోరీలపై ఉక్కు పాదం మోపి వాటిని నియంత్రిస్తామని చెప్పారు.


అవార్డు అందుకుంటున్న ప్రేమరాణి

ఉపాధ్యాయుల సమష్టి కృషితోనే పురస్కారం

ప్రజాశక్తి-పీలేరు

ఉపాధ్యాయుల సమష్టి కృషి ఫలితమే స్వచ్ఛ స్కూల్ పురస్కారమని ప్రధానో పాధ్యాయురాలు డి.ప్రేమరాణి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ ఆంధ్ర పురస్కారాలు 2025లో భాగంగా పీలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు స్వచ్ఛ స్కూల్ పురస్కారం దక్కింది.స్వచ్ఛ స్కూల్ పురస్కారాన్ని హెచ్ఎం కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం పీలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ పాఠశాల అభివృద్ధి, సుందరీకరణ, స్వచ్ఛత కోసం గతంలో ఇక్కడ పనిచేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. వారి శ్రమ ఫలితంగా స్వచ్ఛ స్కూల్ పురస్కారం పొందగలిగామని చెప్పారు. పాఠశాల అభివృద్ధికి పనిచేసిన ఇంకొందరు టీచర్లు ఇక్కడే పనిచేస్తుండడం, వారితో తాను కూడా కలిసి విధులు నిర్వహిస్తుండడం తనకెంతో గర్వంగా ఉందని చెప్పారు. ఇదే స్ఫూర్తితో ఇకముందు కూడా అందరం ముందుకు పోదామని తెలిపారు.

వైభవంగా దసరా వేడుకలు

ప్రజాశక్తి-వాల్మీకిపురం : స్థానిక పంచాయతీ కార్యాలయంలో మంగళవారం దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం పంచాయతీ కార్యాలయాన్ని శుభ్రం చేసి, పనిముట్లకు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మనోహర రాజు, డిప్యూటీ ఎంపిడిఒ సుధాకర్ రెడ్డి, ఇఒ వీరబల్లి రవీంద్ర, సీనియర్ అసిస్టెంట్ చక్రపాణి, సర్పంచ్ గంగులమ్మ, సిబ్బంది శంకర, కుమార్, నరేష్, శివ, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు. **కలికిరి :** కలికిరి మేజర్ పంచాయతీ కార్యాలయంలో ఇఒ అశోక్ ఆధ్వర్యంలో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యాలయాన్ని రకరకాల పూలతో అలంకరించి వివిధ రకాల పనిముట్లు, పంచాయతీ ట్రాక్టర్లకు ఆయుధ పూజ నిర్వహించారు. అక్కడికి వచ్చిన ప్రజలకు పంచాయతీ సిబ్బందికి ప్రసాదాలు పంచిపెట్టి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణయ్య, టిడిపి యువనాయకుడు యోగేశ్‌రెడ్డి, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి-తంబళ్లపల్లి : మండల పరిధిలోని కొటాల గ్రామం అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు సూపర్‌వైజర్ రమణమ్మ, అంగన్వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లబి . స్తుంద న్నారు. పోషకాహార వస్తువులతో ఆ ప్రాంతంలో దొరికే ధాన్యాలతో వంటలు చేసి చూపించారు. రాగి లడ్డూ తయారులు వారికి అందించారు. పిల్ల ల ఎదుగుదలకు పౌష్టికాహారం చాలా అవసరమని తెలిపారు. ప్రతి బిడ్డకు బాలామృతం పెట్టాలని బాలమృతంలో ఉండే పోషక విలువలు గురించి, ఆకు కూరలు, తృణధాన్యాల్లో ఉండే పోషక విలువలు గూర్చి వివరంగా తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్ఎన్.తాండ, ఎద్దుల వేమ న్నగారిపల్లి, ఎద్దు లవారికోట, కె.బోయపల్లి నుంచి చంద్రకళ నాగరత్న, ప్రమీల, సుగుణ, ఆయాలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సూపర్‌వైజర్ రమణమ్మ

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండల పరిధిలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను వాల్మీకి సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండలంలోని తవళం, నిమ్మనపల్లి, దిగువపల్లిలో మహాకవి వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకుని వాల్మీకులు, సంఘం సభ్యులు, ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. దిగువపల్లిలో వాల్మీకి విగ్రహానికి వాల్మీకి సంఘ సభ్యులు పూలమాల వేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహర్షివాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రభుత్వం జరుపు కోవడంతో వాల్మీకులకు ప్రత్యేక స్థానాన్ని కల్పించిందన్నారు. వాల్మీకులకు ఎస్‌టి రిజర్వేషన్ కల్పించాలని కోరారు. వాల్మీకి సంఘ సభ్యులు, **బి.కొత్తకోట :** పట్టణంలోని దిగువ బస్టాండ్‌లో మంగళవారం ఆదికవి శ్రీవాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నా. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైసిపి మండల కన్వీనర్ ప్రదీప్ రెడ్డి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమం మద్దేపల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో వాల్మీకి కుటుంబ సభ్యులతో కలిసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** వాల్మీకుల చిరకాల స్వప్నం ఎస్‌టి జాబితాలో చేర్చడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్ళి న్యాయం జరిగే విధంగా చూస్తామని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ప్రకటించారు. మంగళవారం పట్టణంలో వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పొదల నరసింహులు అధ్యక్షతన వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే స్థానిక చిత్తూరు బస్టాండ్ కూడలిలో వాల్మీకి సాధన సమితి ప్రతినిధులతో కలసి వాల్మీకి విగ్రహానికి పూజలు చేసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు. వాల్మీకులను అభివృద్ధి వైపు నడిపించి వారికి ప్రత్యేక స్థానం కల్పిస్తామన్నారు. పొరుగు రాష్ట్రాలు, జిల్లాల్లో వాల్మీకులు ఎస్‌టి జాబితాలో ఉండగా ఇక్కడ మాత్రమే బిసిలుగా కొనసాగడంపైన వారి అభ్యంతరం సమంజ సమైన దేనన్నారు. అనంతరం టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షికి మన ప్రాంతంలో చాలా చరిత్ర ఉందని, వాల్మీకి జయంతి దేశంలోని హిందువులందరికి పండుగ దినమన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రాగినేని రఘుపతి నాయుడు, మేకల విజయ్‌మోహన్, పూల కుంట్ల హరిబాబు, బొగ్గిటి కృష్ణమూర్తి, టేకుపల్లి శ్రీనివాసులు, రాటకొండ మధుబాబు, మాజీ కౌన్సిలర్ పులి మహాలక్ష్మి, రాధమ్మ, బండి ఆనంద్, పిటియం శివ ప్రసాద్, పారపట్ల వేణు, తేజ, నాని పాల్గొన్నారు. **కలికిరి:** టిడిపి ఎన్నికల హామీ మేరకు వాల్మీకి కులస్థుల ను ఎస్‌టి జాబితాలో చేర్చాలని వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలె శ్రీనివాసులు డిమా ండ్ చేశారు. కలికిరి క్రాస్ రోడ్డు లో మంగళవారం వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి నేతలతో కలిసి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి మహర్షి నేటి సమా జానికి ఆదర్శప్రాయుడని కొనియాడారు. ప్రస్తుత ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువ గళం పాదయాత్రలో ఊరూరా తిరిగి వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీని ఇప్పుడు నెరవేర్చి ఆ హామీని ఇప్పుడు నెరవేర్చి వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చాలని కోరారు. కార్యక్రమంలో పాళెం గ్రామ ప్రజలు, ప్రజలు పాల్గొన్నారు. **వాల్మీకిపురం:** వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకొని మండలంలోని వాల్మీకిపురం, చింతపర్తి, కుందేళ్లవారిపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి విగ్రహాలకు వాల్మీకి సంఘం నాయకులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో 8అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించి, ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం చింత పర్తిలో ర్యాలీ నిర్వహించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్య క్రమంలో వాల్మీకిపురం, చింతపర్తి వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు. **రాయచోటి :** ఆదికవి, రామాయణ మహా కావ్యాన్ని లిఖించిన జ్ఞాననిధి వాల్మీకి మహర్షి అని రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి, టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు సుగువాసి ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలలో భాగంగా శ్రీవాల్మీకి సంఘం అధ్యక్షులు మండ్ల భక్తవత్సలం, సభ్యులు అధ్వర్యంలో ప్రసాద్ బాబు తో కలిసి బస్టాండ్ రోడ్డులో వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసం దర్భంగా ప్రసాద్ బాబుకు శాలువ కప్పి సన్మానం చేశారు. కార్యక్ర మంలో ప్రధాన కార్యదర్శి బండపల్లి మల్లికార్జున, ఉపాధ్యక్షులు, మండ్ల మన్మోహన్, మండ్ల సతీష్, ఆవుల పార్థసారథి, డాల్ సునీల్, బండపల్లి సాయిప్రతాప్, భోగ్యం నాగేంద్ర, మండ్ల రూపేష్, బేల్దారీ రమణ, శ్రావణ్, సుధా, రామయ్య, ఆటో మధు, శశిధర్, ప్రణీత్, రెడ్డి బాబు పాల్గొన్నారు.


వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

రైతులకు అందుబాటులో చీనీ, నిమ్మ మొక్కలు


అమ్మకానికి సిద్ధంగా ఉన్న చీనీ మొక్కలు

ప్రజాశక్తి- రైల్వేకోడూరు

స్థానిక పట్టణంలోని ప్రభుత్వ ఎపి మోడల్ నర్సరీలో నాణ్యమైన చీనీ, నిమ్మ మొక్కలు ఉద్యాన రైతులకు అందుబాటులో ఉన్నాయని హార్టికల్చర్ ఫామ్ ఉద్యాన అధికారి బి.లోకేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో చీనీ నిమ్మ తోటలలో చీడపీడలు ఉధృతి పెరగడం వలన పంటల విస్తీర్ణం క్రమంగా తగ్గుతోందని, ఈ సమస్యను అధిగమించడానికి రైతులు మేలైన రకాలు, నాణ్యమైన మొక్కలను ప్రభుత్వ నర్సీల నుండి కొనుగోలు చేయాలని సూచించారు. ప్రధానంగా మొక్కలు ఎంపికలో జాగ్రత్త వహించాలని,చీనిలో అయితే రంగపూర్ మీద అంటు కట్టిన రెండు నుండి రెండున్నర అడుగుల ఎత్తు కలిగి, నాలుగైదు ఆరోగ్యకరమైన కొమ్మ నుండి రెండున్నర నుండి మూడున్నర సెంటీమీటర్లు మందం కలిగిన మొక్కలను ఎంపిక చేసుకోవడం వలన చీడపీడలను తట్టుకొని అధిక దిగుబడులను పొందవచ్చని తెలిపారు. నిమ్మలో బాలాజీ, పెట్లూరు సెలెక్షన్ వంటి నిమ్మరకాలను సాగు చేయడం వలన చీడపీడలను తట్టుకొని రైతులు అధిక దిగుబడులను పొందవచ్చని తెలిపారు. ఉద్యాన రైతులకు నాణ్యమైన మొక్కలను అందించే ఉద్దేశంతో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ ఎపి మోడల్ నర్సరీలో రంగపూర్ మొలకలపై కట్టిన చీనీ అంట్లు 80,000,పెట్లూరు నిమ్మ మొక్కలు 15,000 దాకా రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తమ నర్సరీలో చీనీ మొక్క ధర రూ. 55 గాను, నిమ్మ మొక్క ధర రూ.25 గాను అందిస్తామని చెప్పారు. నైణ్యమైన మొక్కలను ఎంపిక చేసుకొని సాగు చేయడం ద్వారా సుమారు 30 సంవత్సరాల వరకు కూడా చెట్లు మన్నికనిస్తాయని తెలపారు.


తహశీల్దార్‌తో మాట్లాడుతున్న గ్రామస్తులు

శ్మశాన వాటిక సమస్య పరిష్కారం

ప్రజాశక్తి-పీలేరు

మండల పరిధిలోని తలపుల పంచాయతీ, దళితవాడలోని స్మశాన వాటిక సమస్యకు పరిష్కారం లభించింది. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్య ఎట్టకేలకు మంగళవారం జిల్లా ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యుల చొరవ, తహశీల్దార్ కృషితో గ్రామస్తులకు మేలు జరిగింది. శ్మశాన వాటిక కోసం గతంలో గ్రామానికి దూరంగా గుట్టల్లో స్థలాన్ని కేటాయించారని, మృతదేహాలను తీసుకుని అక్కడకు చేరుకోవడం, అంత్యక్రియలు నిర్వహించడం చాలా కష్టంగా ఉందని దళితవాడ వాసులు దశాబ్దాలుగా అధికారులకు విన్నవించుకోవడం జరిగిందన్నారు. ఇదే విషయాన్ని జిల్లా ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలోనూ సభ్యులు బోదేశావలి, పాలకుంట శ్రీనివాసులు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని గుర్తు చేశారు. పీలేరు రెవెన్యూ అధికారులు గత కొన్ని రోజులుగా శ్మశాన వాటిక ఏర్పాటు కోసం తలపుల పరిసరాల్లో అనువైన స్థలం కోసం పరిశీలన జరిపారని, వారి శ్రమ ఫలించి హరిజనవాడ సమీపంలోనే, తలపుల - యల్లమంద ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న సర్వే నెం.882లో 30 సెంట్ల ప్రభుత్వ స్థలం గుర్తించడం జరిగిందని చెప్పారు. తహశీల్దార్ శివకుమార్, డివిఎంఎసిసభ్యుడు బాదేశావలి, ఆర్ఐ మురగయ్య, విఆర్ఒ శ్రీనివాసులు, టిడిపి నేత అబ్బవరం అమరనాథరెడ్డి తలుపుల, హరిజనవాడ గ్రామస్తులతో శ్మశాన స్థల విషయమై చర్చించి వారిని ఒప్పించారు. తహశీల్దారు మాట్లాడుతూ త్వరలోనే స్మశాన వాటిక కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపి అనుమతులు తీసుకుంటామని, అనుమతులు వచ్చిన వెంటనే ప్రహరీ, దారి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. తమ గ్రామ సమస్య పరిష్కారానికి చొరవ తీసుకున్నందుకు దళితవాడ వాసులు బోదేశావలి, అధికారులు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

సమస్య పరిష్కారానికి సహకరించండి

ప్రజాశక్తి-పీలేరు

ప్రజా సమస్యల పరిష్కారానికి తమతో సహకరించాలని కొత్తగా విధుల్లో చేరిన గ్రామపంచాయతీ ఈఓను సర్పంచ్ డాక్టర్ షేక్ హబీబ్‌బాషా, వార్డు సభ్యులు కోరారు. మంగళవారం సర్పంచ్, వార్డు సభ్యులు కొత్తగా వచ్చిన ఇఒ బ్రహ్మానంద రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా వారు యువతో మాట్లాడుతూ పబ్లిక్ గ్రీవెన్స్‌ను సకాలంలో పరిష్కరించేందుకు సహకరించాలని ఇఒకు విజ్ఞప్తి చేశారు. దినదిన అభివృద్ధి చెందుతున్న పీలేరు పట్టణ జనాభా కూడా అందుకు తగ్గట్టుగా పెరుగుతోందని అన్నారు. ముఖ్యంగా పట్టణంలో.పారిశుధ్యం, విద్యుత్ దీపాలు, స్థానిక ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు. పట్టణ అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి ఈవోగా తాము చేపట్టే పనులకు తమ పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉదయ్ కుమార్, నాగభూషణం, మల్లికార్జున రెడ్డి, సాంబశివారెడ్డి, కాలేషా, సచిన్, విక్టరీ వెంకటర మణారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, పిక్కా రమణ, ఆబిద్, పరమేష్, షాజహాన్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన హారిక

ప్రజాశక్తి-పుల్లంపేట



మండల పరిధిలోని కొత్తపేట జడ్‌పి హైస్కూల్‌లో విద్యను అభ్య సిస్తున్న హారిక రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలకు ఎంపికై నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. మంగ ళవారం మైదు కూరులో జిల్లాస్థాయి ఎస్‌జిఎఫ్ బాలికల బాల్ బ్యాడ్మింటన్ ఎంపికల్లో పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన హారికను పాఠశాల ఉపాధ్యా యులు అభినందిం చారు. త్వరలో రాష్ట్రస్థాయి పోటీలు తూర్పు గోదావరి జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని ఆ పోటీల్లో హారి క పాల్గొం టుందని తెలిపారు. పాఠశాల పీడీ సాయిరాం, డాక్టర్ బాలశేఖర్ ప్రత్యేకంగా అభినం దించారు.


క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ముగిసిన స్కూల్ గేమ్స్

ప్రజాశక్తి - నందలూరు

మండలంలోని నాగిరెడ్డిపల్లి జడ్‌పి హైస్కూల్‌లో గేమ్స్ ఫెడరే షన్ మండల కో-ఆర్డినేటర్ గౌరీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీలు ఘనంగా ముగిశాయి. పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానో పాధ్యాయురాలు గ్లోరీ, కిరణ్, ఉజాల నేతృత్వంలో మంగళవారం బాల బాలికలకు వేర్వేరుగా రన్నింగ్ రేస్, జావెలిన్ త్రో, ఖోఖో పోటీలు జరిగాయి. ఈ పోటీలలో ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం మూడు రోజులపాటు నిర్వహించిన ఈ మండల స్థాయి ఆటల పోటీల్లో వ్యాయామ ఉపాధ్యాయులు సుస్మిత, జగన్, అభిషేక్, ప్రభాకర్ పాల్గొన్నారు.

పాఠశాలలో వసతుల కల్పనే లక్ష్యం

ప్రజాశక్తి-వీంబల్లి : వీరబల్లి జడ్‌పి పాఠశాలకు అన్ని వసతులు కల్పించాలని లక్ష్యంతోనే ప్రధానోపాధ్యాయుడు అడిగిన మేరకు గేటు వితరణ అందించినట్లు మండల నాయకుడు స్థల దాత తాటికుంట్ల శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వితరణగా ఇచ్చిన గేటుకు ప్రధానోపాధ్యాయులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పాఠశాలకు మా తాత పేరిట హై స్కూల్ కు మైదానానికి స్థలం ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుత పాఠశాల విద్యార్థుల ఉపాధ్యాయుల కోరిక మేరకు డెస్కులు, ఒక తరగతికి కూడా అందించినట్లు తెలిపారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తామని అనంతరం ఆయనను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వివేకానంద పాఠ శాల హెచ్ఎం మధుసూదన్ రెడ్డి, టిడిపి నాయకుడు వెంకటేష్ నాయుడు, తుమ్మల రమేష్, నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శ్రీధర్‌రెడ్డి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఈశ్వర్‌రెడ్డి

కల్తీ మద్యం కేసును సిబిఐకి అప్పగించాలి : వైసిపి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ములకలచెరువులో వెలుగు చూసిన కోట్లాది రూపాయల కల్తీ మద్యం కేసును సిబిఐ కి అప్పగించి సమగ్ర విచారణ జరిపించాలని తంబళ్లపల్లె నియోజకవర్గ వైసిపి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆర్‌సి ఈశ్వర్‌రెడ్డి, రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఆముదాల మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందన్నారు. ఇందుకు నిదర్శనమే మొలకలచెరువు మండల కేంద్రంలో కోట్లాది రూపాయల కల్తీ మద్యం వెలుగు చూసిందన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి దాసరపల్లి జయచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కల్తీ మద్యం తయారవుతున్నా అతనికన్నా పెద్ద తలకాయ ఉందని వైసిపి నాయకులు ఆరోపించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి ప్రజలకు నిజానిజాలు వెల్లడించాల్సిన అవసరం ఉందన్నారు. అవినీతి, అక్రమాలన్నీ టిడిపి హయాంలో జరుగు తున్నాయని, వీటిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ అక్రమ కల్తీ మద్యం కేసులో ఎవరైతే పెద్ద తలకాయ ఉన్నారో వారిని బట్టబయలు చేసి వెంటనే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలన్నారు. 2024 ఎన్నికల్లో సిఎం చంద్రబాబే జయచంద్రారెడ్డికి టిడిపి అభ్యర్థిగా బి ఫారమ్ ఇచ్చారని గుర్తు చేశా రు. ఇప్పుడు అతనికి కల్తీమద్యం మరకలు అంటడంతో వెంటనే వైసిపి మనిషని బురద జల్లడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కల్తీ మద్యానికి అవసరమైన ముడి సరుకు ఎక్కడినుంచి వచ్చింది, అందుకు తగ్గ మిషనరీ ఎవరి ప్రమేయంతో ఇక్కడికి చేరింది, వీటి మూలాలు ఎక్కడెక్కడున్నాయి, తదితర అంశాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టి అసలైన నేరస్తులను ప్రజలముందు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు నాగిరెడ్డి, సాంబ, సురేంద్రనాథ్, ప్రసాద్ రెడ్డి, రామచంద్ర, శ్రీనివాసులు, ఖాదరవల్లిపాల్గొన్నారు.

భూ రీసర్వేను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని అప్పయ్యరాజుపేట గ్రామంలో మంగళవారం నిర్వహిస్తున్న రీ సర్వే కార్యక్రమాన్ని రాజంపేట సబ్ కలెక్టర్ భావన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ భావన మాట్లాడుతూ భూ రీసర్వే కార్యక్రమాన్ని అధికారులు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎటువంటి పొర పాట్లకు తావు లేకుండా నిర్వహించాలని అధికారులు ఆదేశించారు. అనంత య్యగారి పల్లిలో సోలార్‌కు సంబంధించిన స్థలాన్ని కూడా ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో తహశీల్దార్ పుల్లారెడ్డి, ఆర్ఐ రాజశేఖర్, అధికారులు పాల్గొన్నారు

క్రైం కార్నర్


వివరాలను వెల్లడిస్తున్న డిఎస్‌పి కృష్ణమోహన్

ముగ్గురు మోసగాళ్లు అరెస్టు

- మాయ మాటలు నమ్మి మోసపోవద్దు : డిఎస్‌పి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే మాయ మాటలు నమ్మి ఎవరు మోసపోకూడదని రాయచోటి డిఎస్‌పి కృష్ణమోహన్ అన్నారు. మంగళవారం రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాయమాటలు చెప్పి మోసం చేసిన ముగ్గురు నిందితులని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీకి చెందిన షేక్ హారున్, మీరాజ్, మధ్యప్రదేశ్‌కు చెందిన నూర్ మొహమ్మద్‌ఖాన్ ముగ్గురు నిందితులు రాయచోటి పట్టణంలో వివిధ షాపులకు వెళ్లి వస్తువులు కొనుక్కొని హిందీలో మాట్లాడుతూ వారితో పరిచయం పెంచుకున్నారని తెలిపారు. తర్వాత వారి వద్ద 100 దిర్హాంలు దుబాయ్ కరెన్సీ నోట్లు ఉన్నాయని ఒక నోటు విలువ ఇండియన్ కరెన్సీ సుమారు రూ.2400లు ఉంటుందని, ఒక్కొక్క నోటు వెయ్యి రూపాయల చొప్పున ఇస్తామని నమ్మించారని తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆశతో ఓ వ్యక్తి అర్ధగంటలో రూ.4.50లక్షలు సమకూర్చుకొని నిందితులు చెప్పిన రాయచోటిలోని కడప రింగ్ రోడ్డు వద్దకు వెళ్లగా అప్పటికే నిందితులు దుస్తుల్లో గుండ్రంగా చుట్టిన న్యూస్ పేపర్లు సిద్ధంగా ఉంచుకొని దానిపై దుబాయ్ కరెన్సీ 100దిర్హాం ఉంచి రూ.4.50లక్షలు దోచు కెళ్లారని పేర్కొన్నారు. బాధితుడు క్లాత్‌ను విప్పి చూస్తే అందులో గుండ్రంగా చుట్టిన న్యూస్ పేపర్లు, బట్టల సోపు ఉండడంతో మోసపోయానని గ్రహించి వెంటనే పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడని చెప్పారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు చాకచక్యంగా ముగ్గురు నిందితులను సుం డుపల్లి రింగ్ రోడ్డు వద్ద అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.4.50లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు తెలి పారు. నింది తులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన అర్బన్ సిఐ చలపతి, ఎస్ఐ బాలకృష్ణ, కాని స్టేబుల్ అమ ర్నాథ్, బాబ్జి, రామకృష్ణ, స్పెషల్ పార్టీ సిబ్బంది శీను, మల్లికార్జున ను ప్రత్యేకంగా అభి నందించారు. ప్రజలు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న మాయమాటలు నమ్మి మోస పోకూ డదని సూచించారు. అలాంటివారు ఎవరైనా ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

ఇద్దరు శ్రీగంధం స్మగ్లర్లు..

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : జిల్లాలోని బి.కొత్తకోట మండలంలో శ్రీగంధం చెట్లను నరికి అక్రమంగా కర్ణాటకకు తరలిస్తున్న ఇద్దరు స్మగ్లర్లను మంగళవారం ఫారెస్ట్ అధికారులు అరెస్టు చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి మదనపల్లె ఫారెస్ట్ రేంజ్ అధికారి జయ ప్రదరావు తెలిపిన వివరాల మేరకు.. బి.కొత్తకోట మండలం, మొగసాలమర్రికి చెందిన శ్రీనివాసులు, తంబళ్లపల్లె మండలం, ఇట్నేనివారిపల్లికి చెందిన టి. శివకుమార్ వ్యవసాయ పొలాల వద్ద అక్రమంగా శ్రీగంధం చెట్లను నరికివేశారన్నారు.10 కిలోల దుంగలను పోగుచేసి కర్నాటకకు అక్రమంగా తరలిస్తుండగా, పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్ వద్ద ఎఫ్ ఎస్‌ఒ శివకుమార్, ఎఫ్‌బిఒ జయరాం, సుమిత, దేవేంద్ర నిందితులను అదుపులోకి తీసుకు న్నారన్నారు. వారి వద్ద శ్రీగంధం దుంగలను సీజ్ చేసి, ఫారెస్ట్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని తెలిపారు.


నిందితులతో పోలీసులు